# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 139. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.09.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఫ్లైఓవర్లపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:నగరంలో నిర్మిస్తున్న కొత్త ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేసి.. 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని పలు ప్రాజెక్టులపై పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. మీరాలం చెరువుపై సుమారు 2.5 కి.మీ బ్రిడ్జి నిర్మాణానికి అధికారులు మూడు ప్రతిపాదనలు సమర్పించారు. వాటికి పలు మార్పులు, చేర్పులు సూచించిన సీఎం.. రెండు రోజుల్లో పూర్తి సమాచారంతో రావాలని తెలిపారు. మీరాలం బ్రిడ్జిని హైదరాబాద్‌లో అత్యంత ప్రముఖ ప్రాంతంగా తీర్చిదిద్దాలని చెప్పారు. హైదరాబాద్‌లో రహదారుల విస్తరణకు సంబంధించి పలు సూచనలు చేశారు.

## ఢిల్లీలో ముగిసిన ఓట్ల లెక్కింపు ..బీజేపీ 48 ఆప్ 22

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసింది. బీజేపీ 48 స్థానాలతో చారిత్రక విజయం సాధించగా, ఆమ్ ఆద్మీ పార్టీ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కౌంటింగ్ ముగిసే సమయానికి బీజేపీ 47 స్థానాలు కైవసం చేసుకోగా, ఓ స్థానంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. ఈసారి కూడా తామే గెలుస్తామని ఆప్ నిబ్బరంగా ఉన్నప్పటికీ, ఓటరు తీర్పు అందుకు భిన్నంగా ఉంది. వరుసగా రెండు పర్యాయాలు ఆప్ ను గెలిపించిన ఢిల్లీ ప్రజలు ఈసారి బీజేపీకి జై కొట్టారు. ఈ విజయంతో 27 ఏళ్ల తర్వాత బీజేపీ మళ్లీ ఢిల్లీ పీఠాన్ని అధిష్ఠించబోతోంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీపై ఢిల్లీ ఓటర్లు ఏమాత్రం కరుణ చూపలేదు. సుదీర్ఘ చరిత్ర ఉన్న హస్తం పార్టీకి ఈ ఎన్నికల్లో కనీసం ఒక్క సీటు కూడా రాలేదు. ఇక, బీజేపీ విజయంతో ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలు, కార్యకర్తలు పొంగిపోతున్నారు.

# బిజెపి 41 స్థానాల్లో గెలుపు..



ఢిల్లీ : అమృత్ తెలంగాణ: అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి41 స్థానాల్లో గెలుపొందింది. మరో 7 స్థానాల్లో ముందంజలో ఉంది. ఆప్ 22 స్థానాల్లో గెలిచింది. మరో 2 స్థానాల్లో ముందంజలో ఉంది. ఢిల్లీ సిఎం, ఆప్ అభ్యర్థి అతిషి బిజెపి అభ్యర్థి రమేష్ బిధురిపై విజయం సాధించారు. జంగ్‌పురాలో ఆప్ అభ్యర్థి మనీష్ సిసోడియా ఓడిపోయారు. ఆయన 600 కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈ స్థానంలో బిజెపికి చెందిన తర్వీందర్ సింగ్ మార్వా గెలుపొందారు. ఢిల్లీ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్, మాజీ విద్యా మంత్రి మనీష్ సిసోడియా ఓటమి పాలైయ్యారు. ఢిల్లీ ఎన్నికల్లో తొలి గెలుపు నమోదు అయింది. కొండ్లీ స్థానం నుండి ఆప్ అభ్యర్థి కులదీప్ విజయం సాధించారు. ఆప్ అభ్యర్థి అతిషి ప్రస్తుతం బిజెపి అభ్యర్థి రమేష్ బిధురి కంటే 3231ఓట్లు వెనుకబడి ఉన్నారు. ఢిల్లీ మాజీ విద్యా మంత్రి మనీష్ సిసోడియా 3869 ఓట్లతో ముందంజలో ఉన్నారు. న్యూఢిల్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న అరవింద్ కేజ్రీవాల్ 430ఓట్లతో వెనుకంజలో ఉన్నారు. 8రౌడ్లు పూర్తి , ఇంకా 5 రౌడ్లు ఉన్నాయి. జంగ్‌పురా నుంచి పోటీ చేస్తున్న ఢిల్లీ మాజీ విద్యా మంత్రి మనీష్ సిసోడియా బిజిపి అభ్యర్థి తర్వీంధర్ సింగ్ కంటే 1314 ఓట్లతో వెనుకబడి ఉన్నారు. కల్కాజీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అభ్యర్థి అతిషి ప్రస్తుతం బిజెపి అభ్యర్థి రమేష్ బిధురి కంటే 1149ఓట్లు వెనుకబడి ఉన్నారు. అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న స్థానంలో ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ పై 254 స్వల్ప మెజారిటీ ఉన్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి ఆప్ అభ్యర్థి, ఢిల్లీ ఆరోగ్య మంత్రి సౌరభ్ భరద్వాజ్ 449 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. కరవాల్ నగర్ నుంచి బీజేపీ అభ్యర్థి కపిల్ మిశ్రా 3109 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. బాబర్‌పూర్ నియోజకవర్గం నుంచి ఆప్ అభ్యర్థి, ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ 5602 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు ప్రారంభం నుండి బిజెపి ముందంజలో కొనసాగుతుంది. 36స్థానాల్లో బిజెపి ముందంజలో ఉండగా, 16స్థానాల్లో ఆప్ ముందంజలో ఉంది. ఓట్ల లెక్కింపు ప్రారంభంలో బిజెపి ముందంజలో ఉంది. ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న స్థానంలో వెనుకంజలో ఉన్నారు. ఆయనతో పాటు అతిషి, మనిష్ సిసోడియాలు కూడా వెనుకంజలో ఉన్నారు. కాంగ్రెస్ ఒకే ఒక స్థానంలో ముందంజలో ఉంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈరోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. తొలి ఫలితాలు ఉదయం 8.15 గంటలకు వెలువడతాయి. 70 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియలో భాగంగా శనివారం దేశ రాజధాని అంతటా 19 ప్రదేశాలలో గట్టి భద్రత మధ్య లెక్కింపు ప్రారంభమైంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, ఆ తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవిఎంలు) లెక్కిస్తారు. ఈవిఎంలు, వివిప్యాడ్ లు యంత్రాలను 70 స్ట్రాంగ్ రూమ్‌లలో ఉంచామని, వాటిని మూడు అంచెల కార్డన్ ద్వారా భద్రపరిచామని ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఆర్ అలిస్ వాజ్ తెలిపారు. పారామిలిటరీ దళాల సిబ్బంది స్ట్రాంగ్ రూమ్‌ల లోపల, రాష్ట్ర సాయుధ పోలీసులు బయటి భద్రతనిచ్చే పనిలో ఉన్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందు జరుగుతున్న సమావేశంలో పాల్గొనడానికి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు శుక్రవారం ఢిల్లీలోని పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అభ్యర్థి అతిషి, పట్పర్‌గంజ్ అభ్యర్థి అవధ్ ఓజా కూడా ఫిరోజ్‌షా రోడ్ (కేజ్రీవాల్ నివాసం) వద్ద జరిగిన సమావేశానికి వచ్చారు. 2025 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న ముగిసింది. మొత్తం మీద 60.39% మంది ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ముస్తఫాబాద్‌లో అత్యధికంగా 69% మంది ఓటింగ్‌లో ఉన్నారు. కరోల్ బాగ్‌లో అత్యల్పంగా 47.40% ఓట్లు నమోదయ్యాయి. బుధవారం జరిగిన చాలా ఎగ్జిట్ పోల్స్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆప్ కంటే బిజెపి ఆధిక్యత సాధిస్తుందని అంచనా వేయగా, కాంగ్రెస్ గణనీయమైన లాభాలను పొందదని అంచనా వేసింది.

### మోడల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు 35,000 మంది అరెస్టు : ఢిల్లీ పోలీసులు

లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా పారామిలిటరీ దళాలతో సహా మూడు అంచెల భద్రతా ఏర్పాటును ఏర్పాటు చేసినట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. మోడల్ ప్రవర్తనా నియమావళి (ఎంసిసి) ఉల్లంఘనకు సంబంధించి 1,090 కి పైగా కేసులు నమోదు చేశామని, ఎంసిసి అమల్లోకి వచ్చిన జనవరి 7 నుండి ఫిబ్రవరి 6 మధ్య ఈ కేసులకు సంబంధించి 35,000 మందిని అరెస్టు లేదా నిర్బంధించబడ్డారని పోలీసులు తెలిపారు.

# వికసిత్ భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుంది : మోడీ



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ ఆధిక్యమిచ్చిన ఓటర్లకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'జనశక్తి ప్రధానమైనది. అభివృద్ధి గెలుస్తుంది. సుపరిపాలన విజయం సాధిస్తుంది. 'ఏబిజెపి 4ఇండియాకు చారిత్రాత్మక ఆదేశమిచ్చిన ఢిల్లీలోని నా ప్రియమైన సోదర సోదరీమణులకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. మీ ఆశీర్వాదాల్ని వేము వినమ్రంగా, గౌరవంగా స్వీకరిస్తాము. ఢిల్లీని అభివృద్ధి చేయడంలో, ప్రజల మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడంలో, వికసిత్ భారత్‌ను నిర్మించడంలో ఢిల్లీ ప్రధాన పాత్ర పోషించేలా చేయడంలో మేము ఎటువంటి రాయిని వదిలిపెట్టబోమని హామీనిస్తున్నాము' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి గెలుపు కారణమైన ఆ పార్టీ కార్యకర్తలను చూసి తాను గర్వపడుతున్నాని మోడీ పేర్కొన్నారు.

# కృష్ణానదిపై తొమ్మిది వంతెనలు



అమరావతి :అమృత్ తెలంగాణ: అమరావతి రాజధానికి అనుసంధానంగా కృష్ణానదిపై మొత్తం తొమ్మిది వంతెనలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అదే జరిగితే కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, బాపట్ల జిల్లాలో కొంతభాగం కలిపి అతి పెద్దనగరంగా తయారవనున్నాయి. వీటి నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. అమరావతి కొత్త రైల్వేలైన్‌తో సమానంగా వీటిని కూడా పూర్తిచేయాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలిసింది. అమరావతి ఔటర్‌రింగు రోడ్డుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో వీలైనంత త్వరగా మిగిలిన పనులూ పూర్తి చేసుకునేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందిస్తోంది.

ప్రసుతం కృష్ణానదిపై కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యలో ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వారధి ఉన్నాయి. కృష్ణా, బాపట్ల జిల్లాలను కలుపుతూ పెనుమూడి వారధి ఉంది. వీటికితోడు త్వరలో రాజధానిలో నుండి వెళ్లే పశ్చిమ జాతీయ రహదారి వంతెన అందుబాటులోకి రానుంది. ఇవి కాకుండా మరో ఆరు వంతెనలు ఏర్పాటు చేయనున్నారు. ఔటర్‌రింగురోడ్డుకు అనుసంధానంగా అమరావతి పశ్చిమ ప్రాంతంలో అమరావతి, మున్నలూరు మధ్య అతిపెద్ద వంతెన నిర్మించనున్నారు. వైకుంఠపురం కేతనకొండ మధ్యలో ఇన్నర్‌రింగురోడ్డుపై మరో వంతెన నిర్మిస్తారు. ఉద్దండ్రాయునిపాలెం, ఇబ్రహీంపట్నం మధ్య రాజధాని ఐకానిక్ బ్రిడ్జి కట్టనున్నారు. వీటితోపాటు వెంకటపాలెం, సూరాయపాలెం మధ్యలో పశ్చిమ జాతీయ రహదారి వంతెన పూర్తవుతోంది. మొత్తం నాలుగు వంతెనలు అమరావతి నూతన నగరంతో కలిసే విధంగా నిర్మించనున్నారు. ఇవి కాకుండా రాజధాని తూర్పుభాగంలో పెనమలూరు మండలం చోడవరం గుంటూరు జిల్లా రామచంద్రాపురం దగ్గర్లో ఇన్నర్‌రింగురోడ్డు వంతెన కట్టనున్నారు. కృష్ణా జిల్లా కాసరనేనివారిపాలెం గుంటూరు జిల్లా పెదకొండూరు మధ్య తూర్పు జాతీయ రహదారి బ్రిడ్జి రానుంది. వల్లూరుపాలెం మున్నంగి మధ్యలో జాతీయ రహదారి వస్తుంది. వీటికి దిగువలో పెనుమూడి వారధి కూడా ఉంది. కృష్ణానదిపై కొత్తగా నిర్మించే వంతెనలన్నీ ఒక్కోదానికి 10 లేదా 15 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండనుంది. దీంతో ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం చెబుతోంది.

### కృష్ణానదిలో పర్యాటకానికి ప్రణాళిక

కొత్తగా నిర్మించబోయే వంతెనలతోపాటు ఒకటీ రెండు బ్యారేజీలు నిర్మించడం ద్వారా నీటిని నిల్వచేసి కృష్ణానదిలో వాటర్ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేయాలంటూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా విడుదల చేసిన విజన్ 2020-21 డాక్యుమెంటులో ప్రస్తావించారు. దీనిలో భాగంగానే ప్రకాశం బ్యారేజీ నుండి అటు కృష్ణాజిల్లా(ప్రస్తుత ఎన్‌టిఆర్), గుంటూరు జిల్లావైపు తాడేపల్లి దగ్గర రైనింగ్ వాల్స్ నిర్మించి పర్యాటకం, నీటిలో బోటు షికార్లు ఏర్పాటు చేయాలనేది గతంలో ఉన్న ప్లాను. దీన్ని ప్రస్తుతం అమలు చేసేందుకు వీలుగా ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు రిటైనింగ్ వాల్స్ చేపడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లావైపు గోడ నిర్మాణం పూర్తి చేయగా, గుంటూరు జిల్లావైపు నిర్మాణానికి ఇటీవల రూ.294 కోట్లు కేటాయించారు. దీనిలో భాగంగానే పెదపులిపాక సమీపంలో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలనేది గత ప్లాను. ఇటీవల ఇచ్చిన మాస్టర్‌ప్లానులో దీన్ని కూడా చూపించారు.

# ఆదాయం వచ్చే పంటలకే ప్రోత్సాహం

### హార్టికల్చర్, ఆక్వాకు ప్రాధాన్యం
### పిడిఎస్ కోసం ప్రజలు తినే వెరైటీల సేద్యం
### టెక్నాలజీతో సాగు కొత్త పుంతలు
### వ్యవసాయశాఖలపై సిఎం సమీక్షలో నిర్ణయం



అమరావతి :అమృత్ తెలంగాణ: రైతులకు ఆదాయం వచ్చే పంటలనే ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం 'అగ్రివాచ్'తో ఎప్పటికప్పుడు అధ్యయనం చేయించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అధికారులను కోరింది. రైతులు ఇష్టానుసారం పంటలు సాగు చేస్తున్నారని, ఈ పాత పద్ధతులు మారాలని సూచించింది. ఉద్యానవన పంటలను, ప్రకృతి సేద్యాన్ని పెంచాలని ఆదేశించింది. వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటును తప్పనిసరిగా 20 శాతానికి పెంచాలని, రాబోయే ఐదేళ్లలో వృద్ధి రేటును 30 శాతానికి తీసికెళ్లాలని, అందుకనుగుణంగా ప్రణాళికలు, లక్ష్యాలు నిర్ణయించాలని కోరింది. వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సమీక్షించారు. ఆ వివరాలను వ్యవసాయ మంత్రి కె అచ్చెన్నాయుడు మీడియాకు వివరించారు ప్రస్తుతం వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటు 15.86 శాతంగా ఉందని. ఎట్టి పరిస్థితుల్లో 20 శాతానికి తక్షణం పెంచాలన్నారు. వ్యవసాయ పంటల కంటే హార్టికల్చర్ పంటలపై రైతులకు ఆదాయం రావట్లేదన్నారు. '18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ వలన స్థూల ఆదాయం 1.52 లక్షల కోట్లు కాగా, వ్యవసాయ పంటలు ఖరీఫ్, రబీ కలుపుకొని 52 లక్షల హెక్టార్ల సాగు ద్వారా 57 వేల కోట్ల ఆదాయం వస్తోంది. అందుకే పామాయిల్, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి వాటిని సర్కారు ప్రోత్సహిస్తుంది' అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పామాయిల్ పరిశ్రమలను పిపిపి పద్ధతిలో నెలకొల్పుతామని. తక్షణం 50 వేల ఎకరాల్లో సూక్ష్మ సేద్యాన్ని అదనంగా ప్రవేశపెడతామన్నారు. సబ్సిడీలిస్తామని చెప్పారు. కుప్పంలో హార్టికల్చర్ పంటలను నిల్వ చేసేందుకు కూలర్లు ఏర్పాటు చేయడంతో. ఆ ప్రయోగం విజయవంతమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఈ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. 'అనంతపురంలో పైలెట్ ప్రాజెక్టు కింద హార్టికల్చర్ హబ్‌గా నిర్ణయించాం అటువంటి వాటిని రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాల వారీగా నిర్వహిస్తాం. హార్టికల్చర్ కోసం గ్రామీణ ఉపాధి హామీ నిధుల వాడకాన్ని రూ.200 కోట్ల వరకు పెంచుతాం. పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు ప్రకృతి సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రవేశపెడతాం. అందుకోసం అదనంగా కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఒకప్పుడు ధాన్యం పండించిన రైతులు ధనవంతులుగా ఉండేవారు. ప్రస్తుతం పరిస్థితి రివర్స్ అయింది. హార్టికల్చర్ పంటలు పండించే రైతులు ధనవంతులవుతున్నారు. ఆక్వానూ ప్రోత్సహిస్తాం. తృణ ధాన్యాలను ప్రోత్సహిస్తాం. పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ అవుతోంది. అందుకోసం ప్రజలు ఏ రకాలను ఇష్టపడతారో వాటినే రైతులు పండించేలా చర్యలు చేపడతాం అని మంత్రి తెలిపారు.

# టీమ్ స్పిరిట్ కోసమే ర్యాంకులు




అమరావతి :అమృత్ తెలంగాణ: ప్రతి ఒక్కరూ టీమ్ స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే తమ ఆలోచన అని, అందులో భాగంగానే దస్త్రాల పరిష్కారంలో మంత్రులకు ర్యాంకులు ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గురువారం విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి, ఎవరినీ తక్కువ చేయడానికి కాదని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతోపాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నం అని వివరించారు. దస్త్రాల పరిష్కారంలో తాను కూడా తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. 'పీపుల్ ఫస్ట్' విధానంతో తాను, తన సహచర మంత్రులంతా పనిచేస్తున్నామని తెలిపారు. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సిఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల కష్టాలు తీర్చి, సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశించారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నామని తెలిపారు. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం చేస్తూనే మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామని వెల్లడించారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేస్తామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. టీమ్‌వర్క్‌గా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని తాను విశ్వసిస్తానని తెలిపారు.

# ఆప్ ఓడిపోవడంపై కేజ్రీవాల్‌ని నిందించిన అన్నాహజారే



అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర) :అమృత్ తెలంగాణ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం దిశగా దూసుకెళుతోంది. 70 స్థానాల్లో బిజెపి ఇప్పటికే 46 స్థానాల్లో ముందంజలో ఉంది. పదేళ్ల అధికారంలో ఉన్న ఆప్ కేవలం 25 సీట్లకే పరిమితం కానుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఆప్ ఓటమికి కేజ్రీవాల్ కారణమని సామాజిక కార్యకర్త అన్నాహజారే తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అలాగే ఆమ్‌ఆద్మీ పార్టీ లిక్కర్ అండ్ మనీ కేసు వివాదంలో ఆప్ పార్టీ చిక్కుకోవడం కూడా ఓటమికి కారణమేనని ఆయన ఆరోపించారు. శనివారం ఆయన ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడుతూ.. 'గత కొన్నేళ్లుగా ఆప్‌నే ఢిల్లీ అధికారంలో ఉంది. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే సమయంలో అభ్యర్థి వ్యక్తిత్వం, వారి ఆలోచనలు గెలుపుపై ప్రభావం చూపుతాయి. అలాంటివారే ఎన్నికల్లో పోటీ చేస్తే వారికెలాంటి ధోకా ఉండదని గెలిచే అవకాశం ఉంటుందని చాలా కాలంగా చెబుతున్నాను. కానీ నా మాటల్ని ఆప్ నేతలు వినలేదు. ప్రధానంగా లిక్కర్ అండ్ మనీ కేసులో చిక్కుకోవడం వల్ల ఆప్ చీఫ్ అరవింద్‌కేజ్రీవాల్ ఇమేజ్ దెబ్బతిన్నది. అందుకే ఆప్ నేతలకి ఈ ఎన్నికల్లో తక్కువ ఓట్లు వస్తున్నాయి. ఓటమికి కారణమైంది' అని ఆయన అన్నారు. ముఖ్యంగా లిక్కర్ కేసుకి సంబంధించి కానీ, రాజకీయాలకు సంబంధించి కానీ బిజెపి నేతల ఆరోపణలపై అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడిన తీరు ప్రజలు గమనించారు. ఆయనపై ఆరోపణలు వస్తే నిర్దోషినని తాను నిరూపించుకోవాలి. ఎప్పటికీ నిజం.. నిజమే అవుతుంది. ఇలాంటి విషయాలపై ఓసారి మీటింగ్ జరిగినప్పుడు జరిగిన చర్చల సందర్భంగా నేను పార్టీలో భాగం కానని నిర్ణయించుకున్నాను. అప్పటి నుంచి నేను పార్టీకి దూరంగా ఉన్నాను అని అన్నా హజారే అన్నారు.

## పంట పొలాలకు వెళ్లేదారిని కొలతలు చేపడుతున్నమండల సర్వేయర్ దృశ్యం

పంట పొలాలకు వెళ్లే దారిని సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది



పంట పొలాల దారికి హద్దులను నిర్ధారణ చేస్తున్న సర్వేయర్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి ఫిబ్రవరి 8. అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని పాత గ్రామం నుండి నాసిరాబాద్ కట్ట వద్దకు వెళ్లే రోడ్డు కొందరు ఆక్రమించడంతో వ్యవసాయ రైతులకు దారి లేకుండా పోయింది. వారం రోజుల క్రితం గ్రామ రైతులు బ్రహ్మత్ నారాయణ్, మాడేగాం దేవన్న, గంగారంలు తాసిల్దార్ కార్యాలయంలో పంట పొలాలకు వెళ్లే దారిని కొందరు ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. శనివారం మండల సర్వేయర్ గిర్ధవర్ వేణుగోపాల్ సిబ్బందితో కలిసి రోడ్డు కొలతలు చేపట్టారు. రోడ్డును ఆక్రమించిన రైతుల వద్ద నుండి భూమిని కొలిచి హద్దులు నిర్ణయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో దరఖాస్తు ఇవ్వగానే రోడ్డును కొలిచి ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ కార్యకర్తలు...

మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కి కృతజ్ఞతలు చెప్పిన బాధితులు



సీఎం సాయి నిధి చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

నిర్మల్ జిల్లా కుబీర్ ఫిబ్రవరి 8 అమృత్ తెలంగాణ కుబిర్, మండల కేంద్రానికి చెందిన సునీత, అనే లబ్ధిదారురాలికి సీఎం సహాయ నిధి చెక్కును అందజేయడం జరిగింది . సుమారు 25 వేయిల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కును మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి,మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి, కి ప్రత్యేకలి ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్, సూది రాజన్న, సాయి, నాగేష్, శంకర్ గారు ఉన్నారు.

## గతంలో కాంట్రాక్టర్ చేసిన తప్పిదాలకు ఇప్పుడు పనులు చేపడుతున్న వైనం





నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి పిబ్రవరి 8. అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలోని స్థానిక చేపల మార్కెట్ వద్ద విద్యుత్ స్తంభం 8 మీటర్ల పోల్ ఉండడంతో నిర్మల్ నుంచి బైంసా వైపు వెళ్తున్న 11 కెవి స్తంభానికి తగిలి గతంలో ప్రమాదానికి గురైన కారణాలు ఉన్నాయి: మండల కేంద్రంలో 11 కేవీ స్తంభాలకు ఎల్టిలైన్లు బిగిస్తున్నారు చుట్టుపక్కల ఇండ్ల ప్రజలుప్రజలు ఎప్పుడూ ఏమవుతుందో అని భయపడుతున్నారు. ఏదేమైనా 11 కెవి స్తంభాలు ఎల్టి స్తంభాలు వేరువేరుగా వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## సోషల్ మీడియా వార్తలతో మోసపోతున్న కొత్త రేషన్ కార్డుల బాధితులు

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 8 బైంసా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు లు మీ సేవలో చేసుకోవాలని నిన్నటి నుండి సోషల్ మీడియా లో ప్రచారం కావడంతో ప్రజలందరూ మీ సేవ సెంటర్ల వద్ద క్యూ కట్టారు. కాని ప్రజలకు మళ్ళీ మోసమే జరిగింది. తీరా మీ సేవలో అప్లయ్ చేసుకుందామని వెళ్లే సరికి మీ సేవ సెంటర్ ఆపరేటర్స్ ఇలా వివరణ ఇవ్వడం జరిగింది. ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించిన మాన్యువల్ దరఖాస్తులను పరిశీలించి, ఆ దరఖాస్తుల ఆధారంగానే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిపింది. అందుకే డూప్లికేట్ ప్రక్రియను నివారించేందుకు మీసేవా కేంద్రాల ద్వారా మరోసారి కొత్త దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది.అని చెప్పడంతో నిరాశగా వెనుతిరిగి వెళ్లిపోయారు. ఏది ఏమైన ప్రజలకు మాత్రం రేషన్ కార్డు వస్తుందో లేదో అని చాలా ఆందోళన



బాధితుల తరపున మాట్లాడుతున్న జనసేన నాయకులు

చెందుతున్నారు. ఇలా మోసపూరిత ప్రకటనల ద్వారా ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం అస్సలు సహించేది లేదని జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు డిమాండ్ చేయడం జరిగింది.

## క్రీడా కారుల మదిలో నిలిచిపోతున్న సరైన క్రీడా వేదికగా జోగు ఆశన్న టోర్నమెంట్





శాసనసభ్యులు అనిల్ జాదవ్ ను సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలోని చాంద గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన జోగు బోజమ్మ, ఆశన్న జ్ఞాపకార్థం జోగు ఫౌండేషన్ తరపున మాజీ మంత్రివర్యులు జోగు రామన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టౌర్నమెంటు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరైయ్యారు.టౌర్నమెంటును టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. మొదట క్రీడ ప్రేమికులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులతో కలిసి బ్యాట్ బాల్ చేతపట్టి ఎమ్మెల్యే అనిల్ యాదవ్ తన క్రీడా స్ఫూర్తిని చాటారు... ఈ సందర్భంగా అనిల్ జాదవ్ గారు మాజీ మంత్రివర్యులు జోగు రామన్న క్రీడాకారులకు కల్పిస్తున్న అవకాశాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోవడం జరుగుతుందన్నారు...... రామన్న స్ఫూర్తితో బోత్ కాన్స్టెన్సీలో సైతం వివిధ క్రీడాలలో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు..... ఆదిలాబాద్ సీనియర్ క్రీడాకారుడు హిమ తేజ ఇలాంటి వేదికల ద్వారానే నేడు బీసీసీఐ క్రికెట్ స్థాయిని అందుకోవడం గర్వకారణం అన్నారు..

## మండల అధ్యక్షున్ని సన్మానించిన సత్యనారాయణ గౌడ్




నర్సాపూర్ జి బిజెపి మండల అధ్యక్షున్ని సన్మానిస్తున్న సత్యనారాయణ గౌడ్,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల అధ్యక్షులు గ ఎన్నికైన బర్కుంట నరేందర్, ను సన్మాణించిన సత్యనారాయణ గౌడ్, అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక్కల్లో విజయం కొరకు కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షుడు అర్జున్ సింగ్, జిల్లా కార్యదర్శి రాజేందర్,దత్తురాం,ప్రవీణ్ లు ఉన్నారు...

## ఆధ్యాత్మిక మార్గమే జీవన్ ముక్తికి మార్గం
## సద్గురు పూలజీ బాబా బోధనలు అందరికి ఆచరణీయం





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : మాజీ ఎంపీ సోయం బాపురావు బోథ్ నియోజకవర్గలోని బజార్ హత్నూర్ మండలంఅంద్ గూడా గ్రామ పంచాయతీలో పరమ హంస సంత్ సద్గురుశ్రీశ్రీశ్రీ పులాజీ బాబ ఆలయ వార్షికోత్సవంలో మాజీ ఎంపీ సోయం బాపూ రావ్ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు భక్తి మార్గం తోనే నేడు జీవులకు ముక్తి లభిస్తుంది అని సద్గురువుల బోధనలతోనే శాంతి స్థాపన జరుగుతుందని అందరు భక్తి మార్గంలో నడవాలని పులాజీ బాబా వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లెపూల. నర్సయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు జల్కె.పాండు రంగ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న



సమావేశానికి హాజరైన బిఆర్ఎస్ కార్యకర్తలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగిరెలా శ్రేణులు కృషి చేయాలని బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి జోగురామన్న పిలుపునిచ్చారు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆదిలాబాద్ రూరల్ మండల ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ మేరకు మాజీమంత్రి జోగురామన్న మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజల నుండి తీవ్ర అసంతృప్తి అట్టర్ ఫ్లాప్ అనే వరకు వ్యక్తమయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి గత brs ప్రభుత్వం కృషి చేస్తే... ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు...

## ఢిల్లీ తీర్పే రాష్టంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిపీట్ అవుతుందని బీజేపి పట్టణ అధ్యక్షుడు వేదవ్యాస్ పేర్కొన్నారు







అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ :ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి భారీ విజయం సాధించడం పట్ల ఆదిలాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం ఎదుట ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారన్నారు. రానున్న కాలంలో బీజేపి మరిన్ని విజయాలు సాధిస్తుందన్నారు.. కార్యక్రమంలో నాయకులు గందె కృష్ణ .విజయ్. మురళీధర్. కృష్ణ యాదవ్ కరుణాకర్ రెడ్డి. సుభాష్. రవి రెడ్డి. అర్జున్ రాము సందీప్. సంతోష్. నిఖిల్. రమేశ్. దత్త. దము. సతీష్. తదితరులు పాల్గొన్నారు

## ఆదిలాబాద్ లో 11న మహిళలకు జాబ్ మేళా

ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ: పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 11 టాస్క్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన జీఎల్ఐటీజెడ్ కార్ప్ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా.అతీక్ బేగం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగానికి 10వ తరగతి లేదా ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసుకున్న మహిళ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. వారికి 18 నుండి 27 సంవత్సరాల వయస్సు ఉండాలని. ఇందులో ఎంపికైన వారికి నెలకు రూ.15వేల జీతంతో పాటు, మధ్యాహ్న భోజనం, హైదరాబాద్ లో రవాణా సౌకర్యం, హాస్టల్ వసతికి నెలకు అలవెన్సులు ఉంటాయని పేర్కొన్నారు. మహిళ అభ్యర్థులు కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్తులు తమ సర్టిఫికెట్లతో, ఆధార్, పాన్ కార్డుల తో ఈనెల 11 న ఉదయం 10 గంటలకు కళాశాల ప్రాంగణంలో హాజరు కావాలని సూచించారు.. మరిన్ని వివరాలకు టీఎస్.కేసి కో-ఆర్డినేటర్ డా. కోటయ్య, మెంటర్ చైతన్య, 9885762227 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ శనివారం దిలావార్ పూర్ మండలంలోని న్యూ లోలం గ్రామంలో పర్యటించారు. మొదట గ్రామంలో గల నర్సరీని సందర్శించి నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీరును, పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు. ఎల్లప్పుడు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పెయింటింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్వాడి టీచర్ ను అభినందించారు. అంగన్వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. చిన్నపిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. ఆ తర్వాత గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సరిగేషన్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో నిర్మల్ సిడిపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహేష్, అంగన్వాడీ టీచర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భైంసా లో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత,



అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ పీడీఎస్ బియ్యం వ్యాపారుల గుండెల్లో రైళ్లు.. పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసే సన్నగా చేసి అమ్మే వ్యాపార లింకులను ఛేదించిన జిల్లా పోలీసులు. 362 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెల్లడి శుక్రవారం రాత్రి సుమారుగా 9 గంట ప్రాంతం లో భైంసా లోని నిర్మల్ ఎక్స్ రోడ్ వద్ద కారు మలుపు తిరుగుతూ ఉండగా మహారాష్ట్ర వైపు నుంచి నిర్మల్ వైపుకు వస్తున్నటువంటి 12 టైర్ల పెద్ద లారీ దాని లోపల ఎక్కువ మొత్తంలో ఉన్న సరుకు తో దానిని ఢీ కొట్టి ఆగిపోవడం జరిగింది. అట్టి కార్ యజమాని భైంసా లో కంప్లైంట్ ఇవ్వటం జరిగింది. లారీ డ్రైవర్ అనుమానాస్పదంగా సమాధానాలు చెప్పటం వల్ల జిల్లా ఎస్పీ కి సమాచారం అందించిన భైంసా పోలీస్ సిబ్బంది. వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపిఎస్ ఊటా ఉటిన ఒక ప్రత్యేక టీం నీ భైంసా కి పంపటం జరిగింది. ప్రత్యేక టీం ఎస్పి సూచనల మేరకు దానిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించి అది పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి సన్నగా చేసినవిగా గుర్తించారు. ఎస్పి గారి సూచనలతో మొత్తం 362 సంచుల్లో ఉన్న 36 టన్నుల బియ్యాన్ని సీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లా నిర్మల్ జిల్లాలో గ్రామాల నుండి పీడీఎస్ రైస్ ని తక్కువ రేటుకు కొని జిల్లాలో వీరి ఆటలు సగటం లేదు అని మహారాష్ట్ర లో అజ్ఞాత ప్రాంతంలో కొన్ని మిల్లుల్లో ఆ రైస్ని సన్నగా పాలిష్ చేసి తిరిగి కొన్ని బ్రాండ్ల పేరుతో అమ్మటానికి జిల్లాకి తీసుకు వస్తున్నారు. ఇట్టి వారి పైన చట్ట పరంగా కఠిన చర్యలుంటాయని తెలిపారు. ఈ కేసు లో ఇంకా లోతుగా విచారణ కోసం భైంసా ASP అవినాష్ కుమార్ ఐపిఎస్ నీ నియమించి దీని వెనుక ఎవరున్నారో తెలుసుకుని కేసు చేయటం జరుగునని తెలిపారు. చక చక్యంగా వ్యవరించిన ప్రత్యేక టీం లో పనిచేసినటువంటి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారునిర్మల్ పోలీస్.. మీ పాలిష్..

## బీరవెల్లి వాగులో అక్రమ ఇసుక దందా....

### కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న అధికారులు..మామూళ్ల మత్తులో జోగుతూ అడ్డగోలుగా పైసలు సంపాదించుకుంటున్న అక్రమార్కులకు అండగా నిలుస్తున్న అధికారులు





నిర్మల్ జిల్లా సారంగాపూర్ ఫిబ్రవరి 8 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు ఒకపక్క కలెక్టర్ అక్రమ ఇసుకపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్న కూడా అవి ఏమి పట్టించుకోకుండా యదేచ్ఛగా అక్రమంగా ఇసుకను దోచుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఎటువంటి రాయల్టీ లేకుండా ఇసుకను తరలిస్తున్నారు భూగర్భ జలాలు అడుగంటుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకుండా ముడుపుల మత్తులో వారి స్వార్థం కొరకు ఇంతకైనా తెగిస్తారు అనడానికి బీరెల్లి వాగు నిదర్శనం యదేచ్ఛగా జెసిబి తో ఇసుకను తవ్వుతున్న చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ అక్రమ ఇసుకను అరికట్టాలని బీరవెల్లి గ్రామస్తులు కోరుతున్నారు

## జిల్లాలోని పలు ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థుల పోషకులతో ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతిపై సమావేశాలు



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లాలోని పలు ప్రభుత్వ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థుల పోషకులతో ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతిపై సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతిపై వివరాలను ఉపాధ్యాయులు పోషకులకు అందిస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో పిఎంశ్రీ సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల పోశకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి వివరాలు పోషకులకు తెలియజేశారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను పాటిస్తూ చక్కగా చదువుకుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగీత, ఇతర ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు పోరాటం



మెదక్ :అమృత్ తెలంగాణ: నల్లవల్లి–పారానగర్‌లో రాంకీ సంస్థ, జీహెచ్ఎంసీ పెట్టాలనుకుంటున్న చెత్త డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఐ(ఎం) నేతలు అన్నారు. ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఉపసంహరించుకునే వరకు దశలవారీ పోరాటానికి ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామాన్ని సీపీఐ(ఎం) నాయకులు సందర్శించారు. ఊరి నిండా వందలాది మంది పోలీసులు, అధికారులు మోహరించిన పరిస్థితుల్లో సీపీఐ(ఎం) నాయకులు నల్లవల్లి చేరుకోగానే జనం పెద్దఎత్తున ఇండ్ల నుంచి బయటికొచ్చారు. పోరాటాలు చేసే ఎర్రజెండా పార్టీ వాళ్లు మద్దతిచ్చేందుకు వచ్చినందున అందరం ఐక్యంగా ఉద్యమిద్దాం అంటూ మహిళలు, రైతులు, యువకులు, పిల్లలు సైతం వందలాదిగా కదలివచ్చి భారీ ర్యాలీ తీశారు. శివాజీ విగ్రహం సెంటర్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. పచ్చటి పంట పొలాల మధ్య చెత్తకుంపటి పెట్టి ఊర్లను వల్లకాడు చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. జీహెచ్ఎంసీ, పొల్యూషన్, రెవెన్యూ అధికారులు, రాంకీ సంస్థ కలిసి పల్లెటూర్లను పాడుచేయాలని చూస్తే ఎర్రజెండా చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే పర్యావరణ అనుమతులొచ్చాయంటూ పారానగర్‌లో డంపింగ్ యార్డ్ పనుల్ని ప్రారంభించడం అప్రజాస్వామిక చర్య అన్నారు. జవహర్‌నగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల వాయుకాలుష్యం, జల కాలుష్యం ఏర్పడి ఆ ప్రాంతమంతా వల్లకాడుగా మారుతుందన్నారు. అదే పరిస్థితిని పారానగర్, నల్లవల్లి ప్రాంతానికి తేవద్దని కోరారు. కాలుష్యం లేకుండా టెక్నాలజీని వాడుతామని చెబుతున్న అధికారులు అలాంటి టెక్నాలజీని ఇప్పటికే ఉన్న డంపింగ్ యార్డుల్లో పెట్టాలని సూచించారు. పారానగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల చుట్టూ ఉన్న 13 గ్రామాలన్నీ కాలుష్య కోరల్లోచిక్కి తీవ్ర సమస్యలు ఏర్పడతాయన్నారు. వాయు కాలుష్యం, జలకాలుష్యం, భూగర్భ జలాలు పాడవ్వడం, పంట పొలాలు దెబ్బతినడం, పశుపోశణ, పాడి పరిశ్రమ, జీవాల పెంపకం వంటి జీవనోపాధులన్నీ ధ్వంసం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుండిగల్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోనే డంపింగ్ యార్డ్ పెడితే పక్షులు, జీవరాసుల వల్ల ఎయిర్‌లైన్స్‌కు ఇబ్బందులేర్పడతాయన్నారు. ప్రజాభిప్రాయాలకు వ్యతిరేకంగా అధికారులు అప్రజాస్వామికంగా నిర్బంధాన్ని ప్రయోగించి పనులు చేయాలనుకుంటే పోరాటాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఊరి చుట్టూ వేల మంది పోలీసుల్ని మోహరించి డంపింగ్ పనులు చేయాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. ప్రజల జీవితాలను ధ్వంసం చేసే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని కోరారు. ప్రజల పక్షాన సీపీఐ(ఎం) నికరంగా నిలబడి కొట్లాడుతుందన్నారు.అధికారులు, రాంకీ సంస్థ ప్రజల మధ్య బేధాభిప్రాయాల్ని సృష్టించి దొడ్డిదారిన డంపింగ్ యార్డ్‌ను పెట్టాలని చూస్తున్నందున ప్రజలెవ్వరూ చీలిపోవద్దని కోరారు. జేఏసీగా ఏర్పడి దశలవారీగా పోరాటాలు చేయడం ద్వారానే డంపింగ్ యార్డ్‌ను అడ్డుకోగలమన్నారు. పోలీసులు నిర్బంధ చర్యలను ఉపసంహరించు కుని పికెట్స్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, ఆర్డీఓ స్థాయి అధికారెవ్వరూ ఊరికొచ్చి ప్రజలతో మాట్లాడకపోవడం దారుణమన్నారు. తహసీల్దార్ వచ్చినప్పటికీ డంపింగ్ యార్డ్ పెట్టేందుకు అనుకూలంగా మాట్లాడుతున్నందున ప్రజలెవ్వరూ నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్, పటాన్‌చెరు ఏరియా సీనియర్ నాయకులు వాజీద్ అలీ, మాజీ సర్పంచ్ పాల్గొన్నారు.

## ముధోల్ లో ఔరంగజేబు కాలం నాటి వెండి నాణేలు లభ్యం




ముధోల్ : అమృత్ తెలంగాణ: నియోజకవర్గం కేంద్రమైన ముధోల్ లోని బోయి గల్లీలో ఓ వ్యక్తి తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కోసం పునాది పనులు చేపడుతుండగా ఔరంగజేబు కాలం నాటి నాణేలు బయటపడ్డాయి.దింతో స్థానికులు నాణేలు చూడటానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. ముధోల్ కు చెందిన మారుతి తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కొరకు పునాది పనులు కూలీలతో చేపడుతున్నారు. పునాది తవ్వుతుండగా ఒక మట్టి కుండా గడ్డపారకు తగిలి, అందులోంచి నాణేలు బయట పడ్డాయి. దీంతో వెంటనే ఇంటి యజమాని మారుతి ఈ విషయం ముధోల్ ఎస్ఐ సంజీవ్ కు తెలిపారు. శనివారం ఎస్ ఐ సంజీవ్, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి, బయటపడ్డ 92 వెండి నాణేలు స్వాధీన పరచుకున్నరు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచనామ నిర్వహించిన ఆనంతరం ఈ నాణేలను ముధోల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో డిపాజిట్ చేస్తున్నట్లు తహశీల్దార్ వెల్లడించారు. ఈ నాణేలు ఔరంగజేబు కాలం నాటివని పలువురు పేర్కొన్నారు.

## ట్రిపుల్ ఐటీ దత్తత నుండి తప్పుకున్న ఎస్పీ



ముధోల్ : అమృత్ తెలంగాణ:బాసర ట్రిపుల్ ఐటీ ని గత మూడు నెలల క్రితం దత్తత తీసుకున్న ఎస్పీ, దత్తత నుండి తప్పుకొన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే. బాసర ట్రిపుల్ ఐటీ లో తరచూ గతంలో ఆందోళనలు, విద్యార్థుల ఆత్మహత్యలతో వార్తలకు ఎక్కేది. అయితే గత కొన్ని నెలలుగా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ట్రిపుల్ ఐటీ ని దత్తత తీసుకోని ట్రిపుల్ వీసీ సహకారంతో విద్యార్థుల కోసం పలు అవగాహన కార్యక్రమలు ఏర్పాటు చేసి మనోధైర్యాన్ని నింపారు. ఎస్పి దత్తత తీసుకున్నప్పటి నుండి ట్రిపుల్ ఐటీ లో ఎలాంటి ఆందోళనలు జరగలేదు. విద్యార్థులతో మమేకమై తరచూ ట్రిపుల్ ఐటీలో జరిగే సమావేశాలకు ఎస్పీ ప్రత్యేకంగా హాజరై విద్యార్థులతో మాట్లాడేది. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులు నేరుగా ఎస్పీకే ఫోన్ చేసి చెప్పేవారట. దీంతో ట్రిపుల్ ఐటీలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఎస్పీ తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పదో రోజు ల క్రితం ఎస్పీ ట్రిపుల్ ఐటీ దత్తత నుండి తప్పుకోని వేరే పాఠశాల ను దత్తత తీసుకుంది. ఇది ఇలా ఉండగా ట్రిపుల్ ఐటీ లో విద్యార్థులు పరీక్షలు బాగానే రాశారు. అయితే ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో కొంతమంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఫలితాలు వచ్చాయి. దీంతో కొంతమంది విద్యార్థులు శుక్రవారం మేము పరీక్షలు బాగానే రాశామని ఎందుకు ఫెయిల్ చేశారని సంబంధిత అధికారిని నిలదీశారు. రివాల్యుయేషన్లో కొంతమంది విద్యార్థులు పాస్ అయ్యారు. దీంతో విద్యార్థులు ఆందోళన కు దిగటం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలలుగా ప్రశాంతంగా ఉన్న ట్రిపుల్ ఐటీ మరోసారి వార్తలకు ఎక్కటం గమనార్హం. ట్రిపుల్ ఐటీ దత్తత నుండి ఇటివలే తప్పుకున్నట్లు ఎస్పీ జానకి షర్మిల నవతెలంగాణ కు శనివారం తెలిపారు.

## జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి



బజార్ హత్నూర్:అమృత్ తెలంగాణ: గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని మాజీ ఎంపీ సోయం బాపురావు అన్నారు. శనివారం మండలంలోని చింతలసాంగ్వీ గ్రామంలోని ఆదివాసి యుత్ ఆద్వర్యంలో అంతర్రాష్ట్ర కబడ్డి టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపురావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొన్నప్పుడే మానసిక వికాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. నేర్చు కోవాలనే కోరిక, ఆడి గెలవాలనే పట్టుదల ఉంటే పల్లె నుంచి కూడా జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మల్లెపూల నర్సయ్య, మునేశ్వర్ నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, నాయకులు శివుడు, శేఖర్, గ్రామస్తులు భీమ్రావు, హన్మంతు, జగదిష్, లక్ష్మన్, భుమన్న, మరుతి ఆదివాసి యుత్ అద్యక్షుడు సిడం సుబాస్, యుత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# అందాల మీను కవర్ స్టిల్ చూశారా!



'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 2025ను ఆరంభంలోనే బిగ్గెస్ట్ సక్సెస్‌తో ప్రారంభించింది. గత ఏడాది సంక్రాంతికి వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్ పాత్రలో కనిపించడంతో పాటు, ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో జనాలు ఈ అమ్మడిని పట్టించుకోలేదు. కానీ లక్కీ భాస్కర్‌లో మంచి నటనతో పాటు, ఆ సినిమాకు హిట్ టాక్ దక్కడం వల్ల వరుసగా ఆఫర్లు దక్కాయి. లక్కీ భాస్కర్ సమయంలోనే మట్కా సినిమాతో ఫ్లాప్‌ని చవి చూసింది. 8 నెలల పాటూ అన్నీ మానేశా: నిఖిల్ గత ఏడాది 'లక్కీ భాస్కర్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి, ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్‌ను సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే రెండు పెద్ద విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఈ అమ్మడు మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల అయ్యింది. అనగనగా ఒక రాజుతో మీనాక్షి మరో విజయాన్ని తన ఖాతాలో ఇదే ఏడాది వేసుకునే అవకాశాలు ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంక్రాంతికి వస్తున్నాంతో ఈ అమ్మడి పారితోషికం అమాంతం పెరిగిందట. 'ఊర్వశి ఊర్వశి' ఆలాపన సినిమాలతోనే కాకుండా అప్పుడప్పుడు ఇలా అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తోనూ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్‌పై పూజా హెగ్డే కన్నుల విందు చేసింది. స్టైలిష్ గాగుల్స్‌తో విభిన్నమైన ఔట్ ఫిట్‌తో క్లోజప్‌లో ఈ అమ్మడి అందాల ఆరబోత అదిరి పోయింది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ ఐకాన్‌గా ఈ కవర్‌పై మీనాక్షి చౌదరి కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# 'శబ్దం' రిలీజ్‌కి రెడీ



వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివ ళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఈనెల 28న తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'వైశాలి'లో 'వాటర్' హర్రర్ ఎలిమెంట్‌తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో 'సౌండ్' అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225కి పైగా చిత్రాలను పంపిణీ చేసి 'ద్రౌపది, రుద్ర తాండవం' వంటి చిత్రాలకు సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ భారీ బడ్జెట్ చిత్రంతో పూర్తి స్థాయి నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లోనే తొలి భారీ బడ్జెట్ చిత్రం. ఈ చిత్రం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మితమైంది. ప్రేక్షకులకు హర్రర్ స్టయిల్‌లో కొత్త తరహా సినిమా అనుభవాన్ని అందిస్తుంది. సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సినిమా 'సౌండ్' ఆధారంగా తెరకెక్కడంతో, ఈ చిత్రానికి అవుట్ స్టాండింగ్ ఆడియోగ్రఫీని టి. ఉదరుకుమార్ సమకూర్చారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులుతుది దశకు చేరుకునాయి. ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పొందేలా విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ ఎఫెక్ట్స్ ఉండబోతున్నాయి. ఈ చిత్రం ఎన్ సినిమాస్ ద్వారా ఆంధ్ర, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది అని చిత్ర బృందం తెలిపింది. 'ఇప్పటివరకు భిన్న సినిమాలు, భిన్న పాత్రలు పోషించా. వాటికి భిన్నంగా ఇందులో నా పాత్ర ఉంటుంది. ఇలాంటి మంచి సినిమాతో మరోమారు దర్శకుడు అరివళగన్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభతినిస్తుందని కచ్చితంగా చెప్పగలను' అని హీరో ఆదిపినిశెట్టి చెప్పారు. ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: అరుణ్ బత్మనాబన్, ఎడిటర్: సాబు జోసెఫ్, ఆర్ట్ డైరెక్టర్ : మనోజ్ కుమార్.

# తెర కోసం ఏడ్చినా తట్టుకోలేను.. ఖుషీపై జాన్వీ ప్రేమ!



నటన వేరు.. రియాలిటీ వేరు. ఏదైనా తట్టుకోలేని బాధ కలిగితే ఏడ్వటం సహజం. ఇక నటిగా సన్నివేశం కోసం ఏడ్వాల్సి రావొచ్చు ఏదైనా తట్టుకోలేని బాధ కలిగితే ఏడ్వటం సహజం. ఇక నటిగా సన్నివేశం కోసం ఏడ్వాల్సి రావొచ్చు. కానీ తన గారాల చెల్లెలు ఖుషి కపూర్ తెర కోసం ఏడ్చినా తాను తట్టుకోలేనని అంది జాన్వీకపూర్. అంతేకాదు తన సోదరి ఖుషీకపూర్ కి జాన్వీ స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. ఖుషి నటించిన మొదటి పెద్దతెరచిత్రంలవ్ యాపాఈ ఫిబ్రవరి 7న విడుదలవుతుండగా, తన సోదరి కోసం జాన్వీ కపూర్ కూడా ప్రచార సాయం చేస్తోంది. డెబ్యూ నటి సినిమాకి ఆశించిన బజ్ లేకపోవడంతో జాన్వీ ప్రచారం పరంగా మరింత హీట్ పెంచడం ద్వారా యూత్ ని ఆకర్షించాలని ప్రయత్నిస్తోంది. 'ఊర్వశి ఊర్వశి' ఆలాపన ఓవైపు రామ్ చరణ్– బుచ్చిబాబు ఆర్.సి 16సినిమా కోసం షూటింగ్ కి వెళుతున్నా కానీ, మరోవైపు తన చెల్లెలు ఖుషికపూర్ డెబ్యూ సినిమా ప్రమోషన్స్ కోసం జాన్వీ సమయాన్ని కేటాయిస్తోంది. జాన్వీ తాజా పోస్ట్ లో ఖుషీ గురించి ఇలా వ్యాఖ్యానించింది. ఎంత కష్టమైనా కానీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం రేపటి నుంచి అన్ని థియేటర్స్‌లో సందడి చేస్తుంది.

# అందితే జుట్టు...అందకపోతే కాళ్లు!



లైగర్‌లో నటించినందుకు అనన్య పాండేకి బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు సైతం మిస్ అయ్యాయి అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. విజయ్ దేవరకొండ హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'లైగర్' సినిమా తీవ్రంగా నిరాశ పరచింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన లైగర్ సినిమా అట్టర్ ఫ్లాప్ ప్రాజెక్ట్‌ల్లో ఒకటిగా మిగిలి పోయింది. పూరి జగన్నాథ్ గత చిత్రాలు ఇడియట్, పోరికి రేంజ్‌లో హిట్ అవుతుందని భావించిన లైగర్ సినిమా డిజాస్టర్‌గా నిలవడంతో విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహంకు గురి అయ్యారు. ఆ సినిమా వల్ల పూరి జగన్నాథ్ కెరీర్ మరింతగా ఇబ్బందుల్లో పడ్డట్లు అయ్యింది. లైగర్‌లో నటించినందుకు అనన్య పాండేకి బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు సైతం మిస్ అయ్యాయి అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. 'ఊర్వశి ఊర్వశి' ఆలాపన ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో అనన్య పాండే మాట్లాడుతూ.. లైగర్ సినిమాను తన తండ్రి చంకీ పాండే చెప్పడం వల్ల చేశాను అంది. సినిమా విషయంలో స్పష్టత లేకపోవడంతో చేయకుండా ఉండటం మంచిదని తాను భావించాను. కానీ పెద్ద దర్శకుడు, పెద్ద హీరో కావడంతో హిట్ అయితే మంచి ఫ్యూచర్ ఉంటుందని భావించి నాన్న ఒప్పించారని ఆ ఇంటర్వ్యూలో అనన్య పాండే చెప్పుకొచ్చింది. అదే విషయాన్ని గురించి తాజాగా చంకీ పాండే స్పందించారు. లైగర్ ఫలితం చాలా నిరుత్సాహానికి గురి చేసిందని, ఆ సినిమాపై నమ్మకంతో నటించమని తన కూతురుకు చెప్పానని ఆయన అన్నారు. ంకీ పాండే మాట్లాడుతూ... లైగర్ సినిమా ఆఫర్ వచ్చిన సమయంలో అనన్యకు ఆసక్తి లేదు. సినిమా కథలో తాను చాలా చిన్న పిల్ల మాదిరిగా కనిపిస్తానేమో అని అనుమానించింది. అందుకే నా వద్దకు వచ్చి అడిగింది. ఆ సమయంలో నేను ఆమెకు నచ్చ చెప్పి చేసేందుకు ఒప్పించాను. ఇది ఒక బిగ్ ప్రాజెక్ట్ కనుక తప్పకుండా చేయమని నేను చెప్పాను. ఆ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే తప్పకుండా మంచి పేరు వస్తుందని నేను భావించాను. అదే విషయాన్ని ఆమెతో చెప్పిన సమయంలో ఒప్పుకుంది. తీరా చూస్తే ఏదైతే అనన్య ఊహించిందో అదే జరిగింది. సినిమాలో ఆమె లుక్ విషయంలో, పాత్ర విషయంలో విమర్శలు వచ్చాయని చంకీ పాండే అన్నారు. లైగర్ సినిమాను ఒప్పుకోమని నేను చెప్పడం అనేది పెద్ద తప్పుడు నిర్ణయం. ఆ సినిమాలో అనన్య నటించకుండా ఉండాల్సిందని చంకీ పాండే అన్నారు. అయితే కెరీర్‌లో అన్ని సక్సెస్‌లు దక్కవని, కొన్ని సార్లు తప్పనిసరి పరిస్థితుల్లో ఫ్లాప్‌లు పడుతూ ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తప్పకుండా బాలీవుడ్‌లో అనన్య పాండేకి మంచి అవకాశాలు వస్తాయనే నమ్మకంను చంకీ పాండే వ్యక్తం చేశారు. ముందు ముందు బాలీవుడ్‌లో ఆమె ఏ సినిమా ఒప్పుకోవాలన్నా తన నిర్ణయం మాత్రం ఉండదని, ఆమె పూర్తి స్వేచ్ఛతో, ఆసక్తితో ఎంపిక చేసుకోవాల్సిందే అని చంకీ పాండే అన్నారు.

## అమృత్ తెలంగాణ క్రీడావార్తలు

# ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ కొత్త జెర్సీ..



హైదరాబాద్: ఈ నెల 19 నుంచి పాకిస్థాన్, దుబాయ్ వేదికలలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఇక ఈ టోర్నీ నిర్వహణకు దాయాది దేశం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇందులో భాగంగా ఇటీవల గడాఫీ స్టేడియాన్ని సిద్ధం చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అదే స్టేడియంలో శుక్రవారం నాడు తమ జట్టు కొత్త జెర్సీ లాంచ్ ఈవెంట్‌ను కూడా నిర్వహించింది. స్టేడియంలో గ్రాండ్ గా ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా పాక్ కొత్త కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్‌తో పాటు ఇతర క్రికెటర్లందరూ కొత్త జెర్సీ ధరించి స్టేడియంలో రచ్చ చేశారు. పాక్ క్రికెటర్లు మొదట జెర్సీ పైన స్వెట్టర్లు వేసుకొని స్టేడియంలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత ఆ స్వెట్టర్లను విప్పేసి, జెర్సీని రివిల్ చేశారు.

# మరోసారి తండ్రయిన పాట్ కమ్మిన్స్..

హైదరాబాద్: ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ భార్య బెకీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. ఆమెకు 'ఈదీ' అని పేరు పెట్టినట్లు కమిన్స్ ఇన్‌స్టా ద్వారా తెలిపారు. కమిన్స్, బెకీ దంపతులకు ఇప్పటికే ఆల్బీ ఓ కూతురు ఉంది. మరోవైపు భార్య డెలివరీ నేపథ్యంలో శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు కమిన్స్ దూరమయ్యారు. అటు గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతడు పాల్గొనడం లేదు.

# కోహ్లీ ఫ్యాన్స్ కు శుభవార్త చెప్పిన బ్యాటింగ్ కోచ్



హైదరాబాద్: టీమిండియా సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ తో తొలి వన్డేలో ఆడని సంగతి తెలిసిందే. కోహ్లీ మోకాలి నొప్పితో బాధపడుతున్నందున అతడిని తుది జట్టుకు ఎంపిక చేయలేదని కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడించాడు. రేపు (ఫిబ్రవరి 9) టీమిండియా–ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే జరగనున్న నేపథ్యంలో కోహ్లీ ఫ్యాన్స్ కు బ్యాటింగ్ కోచ్ సితాంశు కోటక్ శుభవార్త చెప్పాడు. కోహ్లీ మ్యాచ్ ఫిట్ నెస్ తో ఉన్నాడని, ప్రాక్టీసు సెషన్ కు కూడా వచ్చాడని, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడాడని వెల్లడించాడు. కోహ్లీ రెండో వన్డేలో బరిలో దిగే అవకాశాలున్నాయని అన్నాడు. ఇక, కోహ్లీ టీమ్ లోకి వస్తే యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ లలో ఎవరిని జట్టు నుంచి తొలగిస్తారన్న ప్రశ్నకు మాత్రం సితాంశు కోటక్ సమాధానం దాటవేశాడు.

ఆ విషయం కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ చూసుకుంటారని దీనిపై తాను మాట్లాడలేనని వెల్లడించాడు.

# కేన్ విలియమ్సన్ మరో రికార్డు..

హైదరాబాద్ : న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మరో ఘనత అందుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో (టెస్టు, వన్డే, టీ20లు కలిపి) అత్యధిక పరుగులు చేసిన 17వ ఆటగాడిగా కేన్ నిలిచారు. ఇప్పటివరకు ఆయన 18,685 పరుగులు సాధించారు. ఈ క్రమంలో సౌతాఫ్రికా మాజీ ప్లేయర్ హాషీమ్ ఆమ్లా (18,672) రికార్డును చెరిపేశారు. పాక్‌తో జరుగుతున్న వన్డేలో కేన్ ఈ ఫీట్ సాధించారు. ఈ జాబితాలో సచిన్ (34,357) అగ్ర స్థానంలో కొనసాగుతున్నారు.



# టీమిండియా ఆటగాళ్లకు వజ్రపు ఉంగరాలను బహూకరించిన బీసీసీఐ





హైదరాబాద్: టీమిండియా ఆటగాళ్లకు బీసీసీఐ వజ్రపు ఉంగరాలను బహూకరించింది. ఇటీవల నిర్వహించిన బీసీసీఐ అవార్డుల కార్యక్రమంలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఈ ఉంగరాలను అందించింది. నీలం, బంగారు వర్ణ సమ్మేళనంతో ఉన్న ఉంగరం పైభాగంలో 'టీ20 ప్రపంచ ఛాంపియన్ ఇండియా' అన్న అక్షరాలతోపాటు అశోక చక్రం కూడా ఉంది. ఉంగరానికి ఇరు వైపులా ఆటగాళ్ల పేర్లు, జెర్సీ నంబర్లు, జట్టు ఎంత తేడాతో విజయం సాధించిందో కూడా చెక్కించారు. ఈ వజ్రపు ఉంగరాలను బహూకరణ వెనక పెద్ద కారణమే ఉంది. గతేడాది వెస్టిండీస్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు విజయం సాధించింది. దక్షిణాఫ్రికాతో ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్‌లో ఏడు పరుగుల తేడాతో విజయం సాధించిన భారత్ రెండోసారి టీ20కప్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ నేపథ్యంలో భారత జట్టుకు బీసీసీఐ రూ. 125 కోట్ల నగదు బహుమతిని ప్రకటించింది. అక్కడితో సరిపెట్టకుండా ఇప్పుడిలా వజ్రపు ఉంగరాలను కూడా బహూకరించింది.

# బిగ్ ట్విస్ట్.. టీమ్ ఇండియా టి20, వన్డే కెప్టెన్ మార్పు?

భారత క్రికెట్ క్రింట్రోల్ బోర్డు (బీసీసీఐ), సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముగ్గురిని ఉటంకిస్తూ ఇంగ్లిష్ మీడియా ఈ కథనం రాసుకొచ్చింది టి20, వన్డే ఫార్మాట్లకు కెప్టెన్ మార్పు.. అది కూడా గత ఏడాది వరకు కెప్టెన్ గా చేసిన ఆటగాడికి సారథ్య పగ్గాలు..? నేషనల్ మీడియా కథనాల ప్రకారం వన్డే ఫార్మాట్ కెప్టెన్ గా ఉన్న రోహిత్ శర్మ ను తప్పిస్తారట..? టి20లకు కూడా సూర్యకుమార్ యాదవ్ ను పక్కనపెడతరాట..? ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను ఈ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ చేస్తారట. భారత క్రికెట్ క్రింట్రోల్ బోర్డు (బీసీసీఐ), సెలక్షన్ కమిటీ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ముగ్గురిని ఉటంకిస్తూ ఇంగ్లిష్ మీడియా ఈ కథనం రాసుకొచ్చింది. వాస్తవానికి రోహిత్ టెస్టుల్లో విఫలం అవుతున్నందున ఆ ఫార్మాట్ లో అతడిని తప్పించి యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ ను సారథి చేస్తారని ఇటీవలి ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఊహాగానాలు వచ్చాయి. రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కూడా కథనాలు రాశారు. కానీ, ఇదేమీ జరగలేదు. జూన్ వరకు టెస్టులు లేనందున రోహిత్ ప్రకటన కూడా చేయనందున ఆ విషయం పక్కకుపోయింది. క్రికెట్ లో మళ్లీ.. అదీ పాక్ లో.. వన్డేల ంచి కూడా రోహిత్ తప్పుకొంటాడని ఓ దశలో అభిప్రాయం వ్యక్తమైంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com